షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 334 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

- గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు
- బీజేపీ ఎల్పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది
- గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు
- దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.




## శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి.
- ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం
- కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.
- వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట
- ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట.



హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో - మిగతా3లో



## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని
- ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు
- ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడి

# ప్రపంచంలో మేటి ఐటీ

- జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం
- హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.
- ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు
- 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది. అందులోభాగంగా తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ ముందుకు వచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ సారధ్యంలో కంపెనీ ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధి బృందంతో వారు కీలక అంశాలను చర్చించారు. అనంతరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ - మిగతా3లో

### స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్
## కళాశాలను సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 04** పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణభారతి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నడుస్తుండటంతో తక్షణమే కళాశాలను సీజ్ చేసి కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండలం కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డు అఫ్లియేషియన్ అనుమతి ఇవ్వలేదని అయినప్పటికీ ఇంటర్ బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల అడ్మిషన్లు తీసుకున్నారని దీంతో అనుమతి రాకపోవడంతో అటు అడ్మిషన్ సమయం ఇటు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు సమయం ముగిసింది దీంతో కొత్త గా చేరిన 22 మంది విద్యార్థుల బ్రతుకులు రోడ్డున పడిన పరిస్థితి ఉంది. కనుక ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలను తక్షణమే సీజ్ చేయాలని కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాలలో చేరిన విద్యార్థుల కు న్యాయం చేయాలని అన్నారు.

## ప్రోబా3లో సాంకేతిక లోపం..

- పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా
- కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది
- ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి
- మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు



## ఎల్బీనగర్ సర్కిల్ ఏసిపి ప్రతాప్ కనుసన్నల్లో భారీ అక్రమ నిర్మాణం

**ఏసిపి ప్రతాప్ అండదండలతో నాలుగు ఐదు అంతస్తుల నిర్మాణం**

**ఏసీపీకి మామూళ్లు అందితే కూల్చరు, అందకపోతే కూల్చుతారనే విమర్శలు**

**నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఏసిపి ప్రతాప్..?**

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 04** ఏసిపి ప్రతాప్ అండదండలతో ఎల్బీనగర్ సర్కిల్ జాంగిర్ నగర్ కాలనీలో భారీ అక్రమ నిర్మాణం అనుమతి లేని సెల్లార్, అలాగే అనుమతి జి ప్లస్ టు ఉంటే నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ దారుడు. ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ,అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి అక్రమ నిర్మాణ దారులకు ఏసిపి సహకరిస్తున్నారంటూ, ఏసీపీని ప్రసన్నం చేసుకుంటే చాలు అనుమతులే అవసరం లేదు అన్న చందంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు. ఇలాంటి అక్రమ నిర్మాణాల వద్ద ఏసిపి తో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చాలా గట్టిగానే దండుకున్నారేమో అందుకే ఆ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారనే అనుమానం కూడా వ్యక్తం అవుతుందంటున్నారు స్థానికులు. టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూళ్లు అందితే అక్రమ నిర్మాణాలను కూల్చరని, మామూళ్లు అందకపోతే వెంటనే కూల్చుతారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఏసీపీ వద్దకు ఫిర్యాదులు ఎన్ని ఇచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ఇకనైనా ఏసీపీ ప్రతాప్ అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.





# వెలుగు

గురువారం 5
డిసెంబర్ 2024


## వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో
# సిఎం సభకు భారీగా తరలిన హుజురాబాద్...






-పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభ...

- సభకు తరలివచ్చిన యువత,రైతులు...

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 04:** ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ, నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది. నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని ,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామని ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు. రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు.

## ఆటో టాక్సీ, డ్రైవర్ల సమస్యల
# పరిష్కారానికై డిసెంబర్ 7 న బంద్

సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 04:** డిసెంబర్ 7 న ఒకరోజు ఆటో బ్యాక్ వ్యాన్ రాష్ట్ర వ్యాప్త బంధు సందర్భంగా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఎస్ఐ చౌరస్తాలో పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో ట్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలు కై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్ డ్రైవర్లు ఒకరోజు రాష్ట్ర వ్యాప్త బందు ను విజయవంతం చేసి తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు వేలాది గా తరలి రావాలని గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఆటో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకపోవడం వలన ఆటో క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో లో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఆటో మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అయినా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు జీవనోపాధి పై పెద్ద దెబ్బ తగిలింది నష్టపోయిన



డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రవాణా శాఖ మంత్రి పలు సందర్భాలలో చెప్పడం జరిగినది అయిన గత 12 నెలలు గడుస్తున్నా ఆదుకున్న దాఖలాలు లేవని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తినడం వలన చాలామంది డ్రైవర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి నష్టపోయిన డ్రైవర్ల పక్షాన ఆటో సంఘాలు అనేకమైన ధర్మాలు ఆందోళనలు చేయడం జరిగినది హైదరాబాద్ నగరంలో గత 11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది ఈ మీటర్ చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచాలని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని ఓలా ఉబర్ రాపిడో ద్వారా అక్రమంగా నడిపిస్తున్న టూ వీలర్ లను నిషేధించాలి ఆటో లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని యాక్సిడెంట్ బీమాను 10 లక్షల కు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలని 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్లు కనీసం 5000 ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రంలో ఆటో లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ వాహనాలకు యూనిఫామ్ నిర్ధారణ చేయాలని ఈనెల ఏడో తారీఖున తలపెట్టిన ఆటో బంద్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్కే ఖలీల్ వినయ్ సద్దాం, శ్రీనివాస్, యూనిస్ సయ్యద్ మహారాజ్ ఖాజా తదితరులు పాల్గొన్నారు

## కంటి వైద్యం చేసుకున్న వృద్ధులను పరామర్శించిన సరితా జైపాల్ రెడ్డి





షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూలర్ ప్రతినిధి డిసెంబర్ 04 హుజురాబాద్ మండలంలో రెండు రోజుల క్రితం జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 480 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 40 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉండగా హైదరాబాద్ శంకర్ ఐ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్లు చేశారు ఆపరేషన్ చేసుకున్న వృద్ధులను జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకున్న కాట్రపల్లి గ్రామ ప్రజలు ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి వృద్ధులకు అంధులకు కంటి చూపు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు
## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 04**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబురాల్లో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్సు స్టాప్ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు చీరలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో-ఆర్డినేటర్ ఇంచార్జి పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మాజీ కౌన్సిలర్ వరమ్మ, డివిజన్ అధ్యక్షులు



గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య, నరేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి






**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి డిసెంబర్ 04:** హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య కౌన్సిలర్ లు, ఎమ్మార్వో లు, ఇతర ముఖ్య నేతలు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాటక కళను కాపాడుకోవాలి...

సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 04:** రంగస్థల నాటక కళలను కాపాడుకోవాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. తెలంగాణ నాటక సమాజాల సమైఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన ఎల్. ఉమా మహేశ్ ను సాహితీ కళా వేదిక ద్వారా ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒకనాడు రంగస్థల కళలకు చాలా ఆదరణ ఉండేదని నేడు సినిమా, టి.వి ల రాకతో మరుగున పడిపోయే స్థితికి చేరుకోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగస్థల నటుడిగా ఉమామహేశ్ గత యాభై ఏళ్లుగా తన వంతు కృషి చేస్తున్నారని,జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామమని కొనియాడారు. శాలువా పూల మాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ నాటి కార్యక్రమంలో వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్ ,కళాకారులు సర్వారెడ్డి సితార వెంకటేశ్వర్లు,బాల్ రాం, విజయ్, వెంకటయ్య, మౌలాజి రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంగరాయి రాజేష్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 04:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పోటీకి జరిగిన ఎన్నికల్లో వనపర్తి జిల్లా పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంగరాయి రాజేష్ గెలుపొందారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ బుధవారం ముగిసింది. ఈ ఎన్నికల్లో అనిల్ నాయుడుపై రాజేష్ 963 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ.. భారీ మెజార్టీ తో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. వారి రుణం ఎల్లవేళలా తీసుకుంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నిరాశతో ఉన్న యువతలో ధైర్యం నింపేందుకు యువజన కాంగ్రెస్ తరపున కృషి చేస్తానని సూచించారు. యువతకు కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు

## కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శించిన - ప్రణవ్





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 04:** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చయ్య బుధవారం రోజు ఉదయం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడవగా బుచ్చయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 04:** చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ను రాణించాలని మాంటిస్సోరి అకాడమిక్ డైరెక్టర్ విష్ణు మహంతి భరత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నిమ్మటూరి మిథున,ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్నలు రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టులో రాణించి విజయం సాధించడం అభినందనీయమని,వీరు ఈనెల 8 నుంచి 14 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్ 14 హాకీ క్రీడా పోటీల్లో ఎంపికై నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపిక అందజేసి అభినందించారు. అలాగే ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణిస్తూ నే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతాషాజు,డైరెక్టర్స్ షాజూ థామస్,గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళులర్పించిన వాసవి సంఘం



షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 04: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య జ్ఞాపకార్థంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సముద్రాల(ఐడియా) శ్రీనివాస్ వాసవి పరపతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్ ఉపాధ్యక్షులు సముద్రాల రవి చొల్లేటి కనక భూషణం పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ



షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 04: ఈ నెల 15 నుండి 17 వ తేదీ వరకు మూడు రోజులు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహా సభల పోస్టర్లను ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న చౌటుప్పల్ లో తలపెట్టిన సిపిఎం పార్టీ జిల్లా 3 వ మహాసభలు ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వైషమ్యాలు సృష్టించిందని ఆరోపించారు. దేశ ప్రజల్లో స్వేచ్ఛా స్వాతంత్ర్యం లౌకిక విధానం ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపితో పాటు అనుబంధ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగని సత్య రాజయ్య జూకంటి పౌలు నల్ల మాస తులసయ్య పిక్క గణేష్ మండల కమిటి సభ్యులు సంగీ రాజు మిట్ట శంకరయ్య యాదగిరి గ్యార భాస్కర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల కళా యాత్ర



షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ ప్రతినిధి డిసెంబరు 04 : ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ నుస్తులాపూర్ కొత్త పెల్లి గ్రామాల్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి వడ్లకొండ అనిల్ కుమార్ బృందం ప్రజా పాలన ఆరు గ్యారెంటీ లు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటల రూపంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆవునూరి కోమల మహాదేవుని శ్రీధర్ ఎర్ర సురేష్ రావుల తిరుపతి దొగ్గల శ్రీధర్ దొగ్గల రాజు రావుల సాయికుమార్ కొంకట తిరుపతి ఎండి ఆసియా పోతర వేణి పద్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బిఎస్పీ చర్ల మండలం అధ్యక్షులుగా చల్లగుండ్ల సతీష్ చౌదరి నియామకం

మండల ఇన్చార్జి గా సామల ప్రవీణ్ నియామకం

చర్ల మండల బహుజన వర్గాల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుంది



షణ్ముఖ వెలుగు చర్ల ప్రతినిధి డిసెంబరు 04: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రయోజనం కొరకు సర్వజన హితాయా.... సర్వజన సుఖయా... అనే నినాదంతో బెహన్ జి కుమారి మాయవతి నాయకత్వంలో ముందుకెళ్తున్న రాజకీయ వేదిక అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక పరివర్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు అనంతరం చల్లగుండ్ల సతీష్ చౌదరిని పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా పార్టీ నిర్మాణం కోసం చల్లగుండ్ల సతీష్ చౌదరిని చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, చర్ల మండల పార్టీ ఇన్చార్జి గా సామల ప్రవీణ్ నియోజకవర్గ కోశాధికారిగా దుమ్ముగూడెం మండలం పార్టీ ఇన్చార్జి గా కొప్పుల నారాయణ ను నియమించారు. పార్టీలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ చౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, కచ్చితంగా పార్టీ అభివృద్ధి కోసం, బహుజన వర్గాల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీలోకి ఆహ్వానించి బాధ్యతలు అప్పజెప్పి నందుకు కమిటీ నాయకులకు పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం






బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 04: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ సమావేశంలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఆరు అబద్ధాలు ఆరు మోసాలు వలె కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి చేసి విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని చెప్పారు కానీ ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో గత 40 సంవత్సరాల క్రితం నుండే ఖానా పురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా ఆ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదన్నారు. నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్లు పై చిలుకు నిధులను మంజూరు చేస్తే మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ పాలకులు విఫలమైయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని విమర్శించారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేస్తే దొంగల పాలన ల తయారైందన్నారు. నర్సంపేటలో శాంతి నగర్ లెనిన్ నగర్ ఇందిరమ్మ కాలనీ పాత నర్సంపేట తెలంగాణ కాలనీ కొన్ని ఏండ్ల తరబడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డును మంజూరు చేయలేదని అన్నారు ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని డిమాండ్ చేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ డిమాండ్ చేశారు. యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వం మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు ( ప్రతాప్ ) జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ అజ్మీరా శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి గుడి పూడి రాధాకృష్ణ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ నియోజకవర్గ యాత్ర సహ ప్రముఖ్ తడుక వినయ్ నర్సంపేట పట్టణ కౌన్సిలర్ లు జుర్రు రాజు యాదవ్ బోడ గోల్యా నాయక్ జిల్లా నియోజకవర్గ వివిధ మోర్చా ల సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు యువ మోర్చ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్ఠతో మహా గణపతి హెూమం
# అయ్యప్పకు పంచామృతాభిషేకాలు

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 04 :నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24 వ మండల పూజల మహెూత్సవాల్లో భాగంగా 21 వ రోజు అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. అన్నదాతలు గా నర్సంపేట మండలం చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి న్యాయవాది సుంకరి సంతోష్ రెడ్డి తన సతీమణి సుప్రియ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు మహా గణపతి హెూమం చేసి అయ్యప్ప స్వామికి పాలు పెరుగు నెయ్యి, తేనే లతో పంచామృత అభిషేకాలు చేయగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రాన్స్ లు మంత్రోచ్చారణ తో ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటు మహా అన్నప్రసాద దాతలు బండారి సిరివెన్నెల ఆరుషి మామిడి పద్మ సదానందం దేసు రాధిక సంపత్ తాల్లపల్లి కల్పన రాము కొప్పు సుమతీ సుధాకర్ అలేటి దైవిక్ చెలకలపల్లి శ్రీమాత రమేష్ దంపతులతో పూజలు నిర్వహించి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు పబ్బా రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు శ్రీరాముల శంకరయ్య చకిలం కృష్ణమూర్తి తక్కళ్లపల్లి యుగంధర్ రావు బండారు పల్లి చెంచా రావు పాలకుర్తి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ లు బొద్దుల దివాకర్ వజినపెల్లి శ్రీనివాస్ సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్ వంగేటి గోవర్ధన్ శ్రీరాముల ఈశ్వరయ్య దోమకుంట్ల నందయ్య దుబ్బా రమేష్ బాల్నే సర్వేశం చింతల నిరంజన్ చిలువేరు వెంకటరాజం మిడిదొడ్డి బాబురావు భూపతి లక్ష్మీనారాయణ



లు ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి రాజేంద్రప్రసాద్ రెడ్డి కందుల శ్రీనివాస్ గౌడ్ గురు స్వాములు సంజీవరావు యాదగిరి భరత్ కుమార్ పూల శ్రీదర్ బీరం రవీందర్ రెడ్డి జూన్నూరి చంద్రమౌళి ఆలయ సిబ్బంది దేశి రాము తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువుల కోసం
# కదం తొక్కిన కరీంనగర్ హిందూ ఐక్యవేదిక...

కరీంనగర్ లో భారీ ర్యాలీ... కలెక్టరేట్ ఎదుట నిరసన..

బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు..?

హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణదాస్ ను జైల్లో వేయడం అన్యాయం..

వరదలో స్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టినోళ్ల పై దాడులు చేయడం ఏం సంస్కృతి...?

బంగ్లాదేశ్ హిందువులపై వెంటనే దాడులు ఆపాలి... హిందువులకు రక్షణ కల్పించాలి...

నిరసన కార్యక్రమం సందర్భంగా పీఠాధిపతులు, హిందూ ఐక్య వేదిక నేతల వ్యాఖ్యలు..





షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 04 : బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాది గా తరలివచ్చిన అశేష హిందూ జన సమూహం తో కరీంనగర్ లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హెూమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజు రోజుకు అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనారిటీలపై నిరంతరం దాడులు హత్యలు, దోపిడీలు మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలోస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమాండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డాక్టర్ రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి,రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన కరీంనగర్ జిల్లా బిజెపి...





**10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం..?**

**రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి...**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్....**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 03 :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి హవేలీ నుండి వయా షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలం లోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ లోని ఆర్ అండ్ బి ఎస్ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షా నగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్త పెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయినా ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు .సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడం తో వాహనదారులు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత ఎవరిదని అన్నారు...?ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల అధ్యక్షుడు కరుణాకర్ జిల్లా కార్యదర్శి ఉప్పు రాం కిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్ , ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్ కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడి శెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు..







**సనాతన ధర్మాన్ని బోధించిన తొగుట పీఠాధిపతి.**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 03 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతా రామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని.. గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి దంపతులు నూతన వస్త్రాలను బహూకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని, సమాజం బాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో ఉండేందుకు షిండే అంగీకరించారు



**ముంబై:** మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్ ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను బుధవారం మధ్యాహ్నం కోరారు. ఆయనతో పాటు 'మహాయుతి' భాగస్వామ్య నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం గవర్నర్‌ను కలిశారు. అనంతరం ఫడ్నవిస్, షిండే సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మైత్రీబంధం వెల్లివిరిసింది. ఎన్నికల ఫలితాలకు, సీఎం ప్రకటనకు మధ్య రెండు వారాల జాప్యం తలెత్తడాన్ని తేలిగ్గా కొట్టివేశారు. సీఎం పదవి అనేది కేవలం సాంకేతిక అంశమేనని, తామిద్దరూ కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటామని, ఇక ముందు కూడా అదే కొనసాగుతుందని ఫడ్నవిస్ తెలిపారు.

**షిండేకు ప్రత్యేక కృతజ్ఞతలు: ఫడ్నవిస్**

ఏక్‌నాథ్ షిండేకు ఫడ్నవిస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మంగళవారంనాడు ఆయనను తాను కలిసానని, మంత్రివర్గంలో కొనసాగాలని తాను కోరానని చెప్పారు. "నా కోరికను ఆయన కాదనరని నమ్మకంగా ఉన్నాను. ముఖ్యమంత్రి పదవి అనేది కేవలం మా మధ్య ఒక సాంకేతిక ఒప్పందమే. కలిసికట్టుగానే మేము నిర్ణయాలు తీసుకుంటాం. ఆ విధంగానే ముందుకు వెళ్తాం" అని తెలిపారు.

**సీఎంగా మేమే సిఫారసు చేశాం: షిండే**

ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ, రెండున్నరేళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తన పేరును ఫడ్నవిస్ సిఫారసు చేశారని, ఈసారి ముఖ్యమంత్రి పదవికి ఆయన పేరును తాము సిఫారసు చేశామని తెలిపారు.

**బీజేపీ కీలక సమావేశంతో ఉత్కంఠకు తెర**

ముఖ్యమంత్రి పదవికి ఫడ్నవిస్, షిండే మధ్య పోటీకి బుధవారంనాడు జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంతో తెరపడింది. పార్టీ కేంద్ర పరిశీలకులు సమక్షంలో మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన సీఎం పదవిని చేపట్టేందుకు మార్గం సుగమమైంది. రెండు వారాల ఉత్కంఠకు సైతం తెరపడింది. అనంతరం కొద్ది సేపటికే షిండే, అజిత్ పవార్‌తో కలిసి ఫడ్నవిస్ రాజ్‌భవన్‌కు చేరి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాధాకృష్ణన్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు.

**'మహా' సర్కార్ కొలువుతీరేందుకు ముహూర్తం ఫిక్స్**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ సారథ్యంలోని 'మహాయుతి' కూటమిని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆహ్వానించారు. ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా దేవేంద్ర ఫడ్నవిస్ తమ కూటమి భాగస్వామ్య పార్టీ నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్‌ను కోరిన కొద్దిసేపటికే ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం సాయంత్రం 5.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుందని గవర్నర్‌తో సమావేశానంతరం ఫడ్నవిస్ మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కూడా పాల్గొన్నారు. "గవర్నర్‌ను మేము కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మద్దతు లేఖలను అందజేశాం. మహాయుతి కూటమి ముఖ్యమంత్రిగా నేను ప్రమాణస్వీకార చేసేందుకు మా భాగస్వామ్య పార్టీలైన శివసేన, ఎన్‌సీపీ మద్దతు లేఖలు ఇచ్చాయి. గవర్నర్ మా విజ్ఞప్తులను ఆలకించి గురువారం మధ్యాహ్నం 5.30 గంటలకు ప్రమాణస్వీకారానికి మమ్మల్ని ఆహ్వానించారు" అని ఫడ్నవిస్ తెలిపారు. సీఎం పోస్టుకు తన పేరును సిఫారసు చేస్తూ ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు గవర్నర్‌కు లేఖలు అందజేసినట్టు కూడా ఫడ్నవిస్ తెలిపారు. తమతో ఉన్న ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సైతం మద్దతు లేఖలు ఇచ్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులు కేవలం సాంకేతక పరమైన పదవులేనని, మహారాష్ట్ర కోసం తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. తదుపరి సమావేశంలో ఇతర మంత్రులెవరనేది నిర్ణయిస్తామని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబర్ 04:** అడ్డ గూడూరు మండల పరిధిలోని చిన్న పడి శాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చుక్క రాములు అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం కుటుంబ సభ్యులకు 13 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అల్లె యేసు రత్నం, దెబ్బటి సైదులు, మాజీ ఎంపీటీసీ భుష్పాక చెన్నయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు పూల పల్లి యాదవ రెడ్డి, కాటి చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముసుకు బిక్షం రెడ్డి, తీగల సికిందర్ రెడ్డి, అంబటి రామ నరసయ్య, ఓర్సు నవీన్, చూడి దా చిన్న గట్టయ్య, అంబటి యాదయ్య, అంబటి సోమయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలి





**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 04 :** విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని మెస్ వర్కర్లు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. వనపర్తి జిల్లా మదనా పురం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలకు భూమి పూజ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వంట గదులు పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేలా చూడాలని సూచించారు. భోజనం తయారీలో నాణ్యతను, పరిశుభ్రతను పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.చేసిన మధ్యాహ్న భోజనాన్ని ముందుగా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ పరిశీలించిన అనంతరమే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ముందుగా నాణ్యమైన వంట సరుకులతో పాటు,నాణ్యతతో కూడిన కూరగాయలను వినియోగించాలని,వీటిలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 04:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం అజ్జకొల్లు గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ ఎఫ్ సిఐ గోడౌన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై గోడౌన్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం, మదనా పురం మండల కేంద్రంలో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల భూమి పూజ అంతకు ముందు, అనారోగ్యం పాలైన అజ్జకొల్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ను పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు,
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు

సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సులో మార్పులు జరగబోతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్న వేళ.. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన ఏదీ తమవద్ద లేదని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి ఈ విషయాన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది. యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ..

దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కోసం సబ్సిడీపై ప్రతి సంవత్సరం 56,993 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని వెల్లడించారు. వృద్ధులు, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన సబ్సిడీని పునరుద్ధరించే అవకాశం గురించి అడిగినప్పుడు వైష్ణవ్ ఈ మేరకు స్పందించారు. ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వా శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com